# కథ

పి.వి.బి.శ్రీరామమూర్తి

# ప్రశ్న

**"ఎవులయ్యా? ఎవులుగావాలా?"**

**దుమ్ము రేపుకుంటూ వచ్చి ఇంటిముందాగిన జీపులోంచి దిగిన వ్యక్తు లను ఉద్దేశించి ప్రశ్నించింది ఎర్రమ్మ. ఆమెకు దృష్టి సరిగ్గా ఆనని కారణాన ఎడంచేతిని ముఖానికి అడ్డంగా పెట్టుకుని కళ్లు చిట్లించింది. "హౌవులే ఎర్రీ! ఆ బాబులెవులూ కోసమే వచ్చినారు?" గుమ్మం దగ్గర మంచంలో చింకి బట్టల మూటలాగ పడి ఉన్న ఎరకయ్య అడిగాడు.**

"చూడమ్మా! ఇక్కడ 'కొంచాడ పద్మ' అనే ఓ పిల్ల ఉండాలి. ఈ ఇంట్లోనేనా? ఆ పిల్ల కోసమే!" అన్నాడు జీపులోంచి దిగిన వ్యక్తి.

జీపు చుట్టూ పిల్లలు ఆషాఢ మాసపు ఈగల్లా మూగేసారు. జీపు ఎరకయ్య ఇంటిముందే 'ఎందు కాగిందా' అని పల్లెజనం సవాలక్ష సందేహాలతో జీపును ముట్టడించారు.

"ఎంది బాబూ! మా పద్దమ్మతో మీకేటి పని బాబూ?" పద్ద ఏం తప్పు చేసిందో, లేక ఆమె మీద ఏ నేరం మోపబడిందో, ఉన్న ఆ ఒక్క ఆదరవును కోడిపిల్లను గ్రద్ధ తన్నుకుపోయినట్లు- భగవంతుడు వీళ్ల రూపంలో ఎందుకొచ్చాడోనని ఎర్రమ్మ గుండె దడదడా కొట్టుకుంది.

"మా పద్దాలు ఎవులు జోలికీ ఎల్లదు బావూ! దానికే తప్పూ తెల్దు బావు. దాంతో మీకేటి పని బావూ!" ఎర్రమ్మ గొంతు గాద్గదికంగా మారింది.

"చూడమ్మా! పద్మ ఉంటే పిలవండి. మీకేం భయం లేదు. ఆమె ఏ తప్పూ చెయ్యలేదు" అని జీపులోంచి దిగిన వ్యక్తి జవాబిస్తోంటే జనం పిన్నా పెద్దా తేడా లేకుండా ఎరకయ్య ఇంటిమీద పడ్డారు. అందులో ఓ మోస్తరు నాయుడు కర్రతో అందర్నీ అదిలించి-

"ముండ పాపలు జీపీ వొస్తే మరాగరు. మీద పడి పోవడమే. మీకేటి సంకటాలర్రా. జీపీలూ, కార్లూ తెల్లార్నేస్తే వస్తానే ఉంటాయి. నెగండి. ఎల్లరా ఎల్లరా!" కర్రతో వెనక్కి నెట్టి- అతడు ముందుకు నడిచాడు.

"చూడమ్మా! మేం 'మళ్లీ బడికి' ప్రోగ్రాం పనిమీద వచ్చాం. మీ పద్మ బాడంగి ఏ.పి. రెసిడెన్షియల్ స్కూల్లో ఏడవ తరగతి మంచి మార్కులతో పాస యింది. తరువాత ఎనిమిది డిస్కంటిన్యూ చేసేసింది. తెలివైన పిల్ల. ఇలాగా అర్ధాంతరంగా చదువులు మానేసినవాళ్లని మళ్లీ స్కూల్లో జేర్పించే పథకంలో భాగంగానే వచ్చాం. ఇలాటివాళ్లు రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. వీళ్లందరి పేర్లూ సి.ఎం.గారి దగ్గరకెళ్లాయి. మీ పిల్లకు అన్ని సౌకర్యాలూ మేం కల్పిస్తాం. స్కూల్లో చేర్పించండి" అన్నాడాయన.

"అలాగా బాబూ!" అని కొంత ఊరట పొందిన ఎర్రమ్మ- "మానాటోల్లకు సదూకుంటే ఏటి ఉజ్జోగా లొత్తాయి బాబూ! సదూకోని ఉజ్జోగాలూ రాక- పనీ పాటులకీ పనికిరాక- దేశ బికార్లయిపోనానిగ్గానీ. ఏదో నాలుగచ్చరం ముక్కలు నేర్చుకున్నాది. మాకన్నా నయం. దానికా సదువు సాలదా బావూ!" కొప్పు ముడి చుట్టుకుంటూ జవాబిచ్చింది ఎర్రమ్మ.

"చూడమ్మా! చదువు కేవలం ఉద్యోగానికే కాదు. ఒక ఇల్లు బాగుపడాలన్నా- ఒక గ్రామం బాగుపడాలన్నా- దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నా- చదువు చాలా అవసరం. అందులోనూ పద్మ లాటి తెలివైన పిల్లలే రేపటి తరానికి పునాదులు" అంటుండగానే పొయ్యి దగ్గర కూర్చుని అన్నం వండుతున్న పద్మ గుమ్మం బయటకి వచ్చింది.

"నమస్కారమండీ!"

"నువ్వేనమ్మా పద్మ!"

"అవునండీ!"

"ఈమె నీకేమవుతుందమ్మా?"

"అమ్మమ్మ"

"నీ తల్లిదండ్రులెక్కడున్నారమ్మా?"

"తల్లి చనిపోయి అయిదు సంవత్సారాలయింది" అని దుఃఖాన్ని దిగమింగుకుని- "తండ్రీ అప్పుడే పోయాడు" అంది. ఆ మాటకు అక్కడున్నవాళ్లంతా బిత్తరపోయారు. పద్మ కళ్లలో నీటి సుళ్లు.

నిజానికి పద్మకు తల్లి చనిపోయింది.

తండ్రి బ్రతికే ఉన్నాడు. కానీ అతనంటే పద్మకు మనసు నిండా అసహ్యం పేరుకుపోయి ఉంది. ఆమెకు నాలుగు సంవత్సరాల వయసు నుండి తండ్రి మీద ద్వేషం ఉంది. కసి ఉంది. పగ ఉంది. ఓరోజు రాత్రి తప్పతాగి ఇంటికొచ్చాడు. తల్లి పడుకుని ఉంది.

"ఒలే నెగే. పందిలాగ తొంగున్నావు" అని కడుపులో తన్నాడు తల్లిని. ఆ దెబ్బకు తల్లి విలవిలా చుట్టుకుంది. ఎంత పల్లెటూరిదయినా అందరిలాగా గోల చేసి మొగుణ్ణి నలుగురిలో పెట్టే రకం కాదు తల్లి. అందుకే లేచి మసిబారిన లాంతరులాగా గోడ మూలన ఉండిపోయింది.

"ఏం, వచ్చిందాకా కూకోనేవేటి? పందికొక్కునాగా తిని తొంగోని బలిసిపోతన్నావు. కూడెట్టు" అన్నాడు పిడికిలి బిగించి దవడ మీద పిడి గుద్దులు గుద్దుతూ.

ఆ దెబ్బకి నాలుక తెగింది. పళ్లు కదిలాయి. నోటంట రక్తం కారింది. వెలుగులో స్పష్టంగా కనిపించింది పద్మకి. పిల్లిని చూసి నక్కిన ఎలక పిల్లలా అంతా కనిపెడుతూ- కదలక, మెదలక ఉండిపోయింది- ఏం చెయ్యలేక, ఏం చెయ్యాలో తెలీక.

తల్లి లేచింది. అన్నం పెట్టింది. కడుపునిండా తినేసాడు. కాసేపు మంచం మీద కాళ్లు చాపుకుని పడుకున్నాడు. కొంతసేపటికి లేచాడు. వీధిలోకెళ్లాడు భుజం మీద బనీను వేసుకుని.

మళ్లీ అర్ధగంటలో తిరిగొచ్చాడు. తల్లిని లేపాడు. "ఒలే. ఆ ముక్కుపుడకా, సెవుట్లో దుద్దులూ ఇటియ్యి" అన్నాడు. "నానివ్వను. అయిదు తూలాల బంగారమూ- నీ తాగుడికి, పేకాటకీ తగలెట్టేసినావు. నానొల్లకున్నాను. ఇయి మాయమ్మ సెవిట్లోనివి. నాయన పేమతో ఇచ్చిన ఈ దిద్దులూ, ముక్కుపుడక. నా పేనాలు పోయినా నానివ్వను గాకివ్వను" అంది.

తల్లికంత ధైర్యం రావటం పద్మకీ ఆశ్చర్యం వేసింది. సంతోషం కలిగింది. "ఇయ్యవా?" అన్నాడు.

"ఇయ్యను" అంది.

"సరే. ఎలగివ్వవో నేనూ సూత్తాను" అని వచ్చిన తోవనే వెళ్లిపోయాడు. పద్మకు గొప్ప ఆనందంగా అనిపించింది. ఆ తరువాత పద్మకి నిద్ర పట్టేసింది. కొంతసేపటికి గోల వినిపించి లేచింది. తల్లి కనిపించ

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ**

"పోనీ.. మీరే అన్నీ కాబట్టి పద్మని పంపి సహకరించండి. రేపు మీ పద్మ బాగా చదూకుని పెద్ద ఉద్యోగస్తురాలు కావటం మీకు మాత్రం సంతోషం కాదూ?" అన్నారు.

"సంతోషమే తండ్రీ. ఎవులి పిల్లలు గొప్పోల్లు కావటం ఎవులికిష్టం కాదు. కానీ అది నేపోతే మాకా దరవు నేదే..." సన్నగా గొణుక్కున్నాడు.

"చెప్పండి. మీకు సందేహం ఏదన్నా ఉందా?" అనడిగాడాయన.

కానీ వాళ్లేం చెప్పగలరు?

ఒకప్పుడు బాగా బతికిన వాళ్లు. రెండెకరాల పల్లం. అయిదెకరాల మెట్టు. కొడుకులూ, కోడళ్లూ లేదు.

నలుగురు వంశాంకురాలు తల్లిని గట్టిగా పట్టుకున్నారు. తండ్రి తల్లి చెవ్వులకున్న దుద్దులు తియ్యబోయాడు. కాల్తో ఒక్కతన్ను తన్నింది తల్లి తండ్రిని. పెద్ద కేక వేసి క్రింద పడిపోయాడు. దాంతో రెచ్చిపోయాడు. చేదకి ఉన్న ప్లాస్టిక్ తాడు తెచ్చాడు. తల్లి మెడకి బిగించాడు. తల్లి గోల చేస్తోంది. ఇద్దరు మనుషులు చెరో ప్రక్కా లాగేసారు. తల్లి నాలుక బయట పెట్టేసింది. కాళ్లు చాపేసింది. మరి పెనుగులాడ లేదు.

"అమ్మా!" పెద్ద కేక పెట్టింది పద్మ.

తండ్రి వచ్చి పద్మ నోటిని గట్టిగా మూసేసాడు. మాట్లాడితే పొడిచేస్తానని కత్తి చూపాడు. తెల్లారాక తల్లిని వల్లకాటికి తీసికెళ్లిపోయారు. పెద్దమనుషులంతా ఏమాలోచించుకున్నారో- అమ్మమ్మా, తాతలకి కబురు చెయ్యకుండానే తల్లి శవానికి నిప్పంటించేసారు.

పెద్దవాళ్లంతా పద్మని దగ్గర కూర్చోపెట్టి చెప్పారు. "తల్లి ఎలానూ పోయింది. నువ్వేమయినా బయటకు మాట వదిలితే నిన్నూ- నీ అయ్యనూ పోలీసులు నానా హింసలూ పెడతారు. జాగర్త!" అని భయపెట్టారు.

ఆ తరువాత అమ్మమ్మా- తాతలకు కబురు చేసారు.

"కిరసనాయిలు దీపం చీరకు తగిలి- ఒళ్లంతా కాలిపోయింది. శవాన్ని ఎవరూ చూడలేకపోయాం. మీరు చూస్తే గుండాగి చచ్చిపోతారు. అందుకే గుట్టుచప్పుడు కాకుండా శవాన్ని తగలెట్టేసాం. మీకెంత కష్టం వచ్చింది. గుండె దిటవు చేసుకోండి" అని పెద్దలు ఓదార్చారు.


అమ్మమ్మా, తాతా నమ్మేసారు. కానీ 'ఆ ప్రక్కనే పడుకున్న తనకేం ప్రమాదం జరగలేదని వాళ్లెందుకు తోచలేదోనన్న' ప్రశ్న పద్మనెప్పుడూ వేధిస్తూనే ఉంటుంది.

వాళ్లు నెత్తీనోరూ మొత్తుకుని ఏడ్చారు. శవాన్ని ఉంచకుండా దహనం చేసినందుకు మేనమామలు పెద్దల మీద కేకలేసారు. వాళ్లెళ్తూ పద్మని వాళ్లతో తీసుకుపోతామన్నారు.

పెద్దలందరూ ఒకచోట చేరి ఏదో గూడుపుఠాణీ చేసారు. "చూడెరకయ్యా! ఇవాళ బాధ రేపుండదు. ఈరోజు కండ పుష్టి రేపుండదు. అప్పుడు నీకీ ఆడపిల్ల బరువవుతాది. నువ్వా పిల్లను తీసుకెళిపోతే ఆడూ బరువు తప్పినాదనుకుంటాడు. నీ కూతురే నీకు దక్కనపుడు- నీ మనవరాల్తో నీకేటి పని. ఆడే పోసిత్తాడు. మావు నేమా, ఇదూరా వల్లకాడా? మాకా మాత్తరం తెలీదా?" అన్నారు.

"అదీ నిజమే!" అని అందరూ పద్మ చేతిలో ఎవరకు తోచిన డబ్బులు వాళ్లిచ్చి- ముద్దులు పెట్టుకుని- ఏడ్చి ఏడ్చి- వదలల్లేక, వదలల్లేక వెళ్లారు.

నెల రోజులకే తల్లి చోట్లో మరొకామె వచ్చింది. ఆమె దగ్గర తండ్రి పిల్లిని చూసిన ఎలకలా అయేవాడు. ఆమె మాత్రం పద్మను తిట్టేది. కొట్టేది. వాతలు పెట్టేది.



ఓ సంక్రాంతికి తాతగారింటికొచ్చి- మరి వెళ్లనని ఉండిపోయింది. వాళ్లూరి మాస్టారెక్కడికో తీసుకెళ్లి పరీక్ష రాయించారు. పాసయింది. ఆ స్కూల్లో తిండికీ, బట్టకీ లోటుండేది కాదు. అందర్నీ మర్చిపోయింది. 'చదువుకోవాలి. పెద్ద ఉద్యోగం చెయ్యాలి!' అని నిర్ణయించుకుంది.

కానీ-

అనుకున్నట్లు జరగలేదు.

సెలవలకు ఇంటికొచ్చింది.

తాత బావురుమన్నాడు. అమ్మమ్మ అక్కున చేర్చుకుంది.

* * *

అంతా విని జీపులో వచ్చిన వ్యక్తి-

"అయితే పద్మకి మీరేమవుతారు?" అడిగాడాయన. ఆ మాటతో ఈ లోకంలోకి వచ్చింది పద్మ.

"అమ్మమ్మా-తాతా!" అన్నారు ముసలాళ్లు.

"కాదు తల్లీ తండ్రీ... అంతకంటే నా పాలిట దేవుళ్లు" అంది పద్మ.

పగలల్లా పొలం మీదే ఉండేవారు. కళ్లంలో సొంత బండీ- ఎడ్లూ. రెండు గేదెలూ- రోజుకి నాలుగు శేర్లు పాలు. పాలమ్మగా వచ్చిన డబ్బులు పై ఖర్చులకు సరిపోయేవి.

ఒక్కగానొక్క కూతురి పెళ్లి కోసం ఒక ఎకరం పల్లం- ఎకరం మెట్టు అమ్మేసారు. ఒక గేదెని అల్లునికి భరణంగా ఇచ్చారు. సంవత్సరానికి రెండు గరిశల ధాన్యం ఇంటికొచ్చేవి. నువ్వులు, మినుగులూ పండించేవారు. పెళ్లానికి, కోడళ్లకి మూడేసి తులాల బంగారం. కాళ్లకి పదేసి తులాల వెండి కడియాలు.

ఇంటినిండా ఇత్తడి సామాను. కంచు సామాను. తిండికి లోటెరగరు. కండలు తిరిగిన శరీరం.

విధి వక్రించింది.

వరసగా రెండు సంవత్సరాలు ఎలేటు (కరవు) పెట్టేసింది. పొలాల్లో నీరు లేక- పంటకొచ్చిన పైరు మాడిపోయి ఒక సంవత్సరం. వేసిన నారు మొలవటానికి నీరు చాలక మరో సంవత్సరం రైతులు కటకటలాడిపోయారు. పెనం మీద ధాన్యం గింజల్లాగా పేలిపోయారు.

ఉన్న బంగారం షావుకారింటికెళ్లింది. గేదెలు సంతకెళ్లాయి.

పొలం తాకట్టుకెళ్లింది. కోడళ్లూ-కొడుకులూ కూలి పనుల్లోకెళ్లారు.

అప్పుడే ఎరకయ్య మంచం ఎక్కాడు.

సరిగ్గా- అదే సంవత్సరం మరో పిడుగు పడింది. అది కూతురి చావు. శవాన్ని కడసారి చూడలేకపోయామన్న దిగులు ఇంటిల్లిపాదినీ కుదిపేసింది.

ఏడ్చి, ఏడ్చి అలిసిపోయిన ఎర్రమ్మ కళ్లు కందిపోయిన పొలాలయ్యాయి.

చూపు మందగించింది. దగ్గరున్న వ్యక్తులు తప్ప ఎవరూ కనిపించరు. కూతురి మీద ప్రేమ-ఆమె మరణంతో నరాలు పట్లు తెగి- ఆ నోటా, ఈ నోటా తెలిసిన నిజాలను తట్టుకోలేక- ఎరకయ్య నరాలు నీరసించి- రక్తం కోపంతో ప్రవహించి- పక్షవాతంతో మంచమెక్కాడు.

రోజురోజుకీ కష్టాలు వడగళ్లలా నెత్తిమీద పడుతోంటే- ఇంట్లో వాస్తు దోషమని- గ్రహ దోషమని- శాంతులు చెయ్యాలని ఎవరో కొంతమంది చెప్తే- వాటి కోసం అప్పులు చేసే ఓపిక లేక- ఆకలి కడుపులు చేత్తో పట్టుకుని- ముక్కుపచ్చలారని పిల్లల్ని చంకనేసుకుని- గంపా, గమేళా- కత్తవా, బొరిగీ భుజాన వేసుకుని ఆకలి పేగులతో ఆవురావురుమంటూ- వలస వెళ్లిపోయారు పిల్లలు!

వెళ్తూ కడవలకు కడవలుగా కన్నీళ్లు కార్చారు.

"అయ్యా! అమ్మ సావుతోనే మనింటికి శని పట్టీనాది. అది రోజురోజుకీ మనసుని డొల్ల సేస్తంది. ఇక్కడోటే ఉండి ఇటు ఈ దైద్రాన్నీ- అటు అమ్మిని మర్చిపోనేని బాదనీ తట్టుకోనేం రా! అందుకే- ఊరొగ్గేసి ఎల్లిపోతన్నాం.

అక్కడకెల్లీ- మాకు తోసింది పంపుతాం. అమ్మా-నువ్వా ఎలాగో గడపండి. మల్లి బతికి బాగుంటే సంకురేతిరికొత్తాం. నాలుగు డబ్బులు పొగై- మడిసెక్కలిడిపించుకోగల సత్తువొత్తే- మల్లా వత్తాం. వోనలు కురిస్తే పొలం పండితే- సుకంగుండాం. వస్తాంరయ్యా!" అని వెళ్తోన్న సంతానాన్ని అడ్డుకోలేకపోయాడు.

వాళ్లెళ్లేక దరిద్రం ఇంటినిండా కమ్మేసింది. మనుషులను కుమ్మేసింది. ముసిల్దానికి కళ్లవుపించక- ముసిలాడికి కాల్లు రాక- నోట్లోకి అయిదు వేళ్లూ వెళ్లక అలమటించారు.

ఆలోచిస్తోన్న తాతను "ఏం ఎరకయ్యా! ఏంటాలోచిస్తున్నావు?" అన్నాడు.

"బాబూ! మీకు నమస్కారం. నాకయితే చదవాలనే ఉంది. చదువుకుని పెద్ద ఉద్యోగస్తురాలిని కావాలనీ ఉంది. నాకా పట్టుదలా ఉంది. అందుకు తగ్గ అవకాశం కూడా కాళ్ల దగ్గరకొచ్చింది. కానైతే నాకు అదృష్టమే లేదు" అంది పద్మ.

"ఏంటమ్మా! నీకేం? నీకెందుకా భయం?"

"భయమేనయ్యా! మా అమ్మమ్మ గుడ్డిదయిపోయింది. మా తాతయ్య పక్షవాతంతో మంచమెక్కాడు. నేను పూటకూలి చేసి- వాళ్ల నోటికింత ముద్దను అందించాలి కదా! వాళ్లకు భూములున్నాయి.

అయితే అవి తణకాలో ఉన్నాయి. అందుకే పింఛనుకు పనికిరాదన్నారు మునసబుగారు.

ఈ పరిస్థితుల్లో వాళ్ల ఖర్మాన వాళ్లనొదిలి రమ్మంటారా?

నాకు చదువు ముఖ్యమా?

వాళ్ల పోషణ ముఖ్యమా?

పోనీ- మా తాతనీ- అమ్మమ్మనీ కూడా నాతో వస్తే- వాళ్లకింత కూడు పెట్టగలరా? చెప్పండి.

అలాగైతే నేనిప్పుడే మీతో వచ్చేస్తాను" అని ఆమె అడిగిన ప్రశ్నకు వాళ్లు సమాధానం చెప్పలేక జీపెక్కేసారు- మల్లీ వస్తామంటూ!

## కరీనా నమ్మకం

**తారలకి వివిధ రకాల నమ్మకాలుంటాయి. తమ జన్మనక్షత్రాన్ని బట్టి వారు ముందుకెళుతుంటారు. కరీనాకపూర్ కూడా ఇప్పుడు ఈ నమ్మకంతోనే ఉంది. కుండలినీ సూత్రాల్ని ఆమె బాగా ఆచరిస్తోంది. 'సినిమాల్లో నటించడం మొదలుపెట్టాక సక్సెస్ కోసం ఇలాంటి సూత్రాలు ఆచరించడం ఎక్కువైపోయింది. ఎందుకంటే ఏ సూత్రం పాటించకున్నా మనమీద మనకు నమ్మకం తగ్గిపోతుంది. అందుకే జ్యోతిష్యుల మాటని అనుసరించి వాటిని అచరించడమే మంచిది కదా! నేనిప్పుడు చేస్తున్నది కూడా అదే' అంటోంది కరీనా.**

